







# తారాతీరం

## జాతీయ నాయకుల పాత్రలలో

ప్రతీ నటుడికి విభిన్నతరహా పాత్రలను చేయాలనివుంటుంది. అలాంటి అరుదైన జాతీయ నాయకుల పాత్రలలో నటించిన బాలీవుడ్ నటులు.

అజెయ్ దేవగన్ : **ద లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్**లో భగత్ సింగ్‌గా నటించారు.

బాబీ డియోల్ : **షహీద్** అనే చిత్రంలో భగత్ సింగ్ పాత్రలో నటించారు.

అమీర్‌ఖాన్ : **ది రైజింగ్** అనే చిత్రంలో మంగళ్ పాండేగా నటించారు.

సచిన్ ఖేద్‌కర్ : **బోస్ ది ఫర్గెటన్ హీరో**లో సుభాష్ చంద్రబోస్ పాత్రలో నటించారు.

మమ్ముట్టి: **అంబేద్కర్** పాత్రలో నటించారు.

పరేష్ రావళ్ : **సర్దార్** చిత్రంలో వల్లభాయ్ పటేల్ పాత్రలో నటించారు.

– కర్నె బద్రీరాజ్







ఆదివారం వార్త

7 ఫిబ్రవరి 2010

## ప్రార్థన

దైవాన్ని ప్రార్థించడం మనిషికి పెద్ద ఉపశమనం. పొద్దుట లేవగానే 'ఈ ఉదయాన్ని ప్రసాదించిన శతకోటి దేవతలకీ, దేవుళ్ళకీ వందనాలు' అని మనసులోనే చెప్పుకోవడంలో మనిషికి ఒక తృప్తి వుంది. ఆపదలో వున్నప్పుడు ఇష్టదైవాన్ని స్మరించడంలో మనసు నిమ్మళిస్తుంది. ప్రార్థించడమంటే ప్రత్యేకించి గుడికి వెళ్ళక్కర్లేదు. ఎక్కడ వున్నా, ఏం చేస్తున్నా దైవాన్ని ఆరాధించడం సాధ్యమే. ఇది మూఢ నమ్మకం కాదు. బలహీనత కాదు. మనిషికి ఉత్తేజాన్ని ఇచ్చే అంశం. వ్యక్తిత్వ వికాస నిపుణులు సైతం ప్రార్థనకి వున్న మహత్తర శక్తిని గుర్తించారు. అందువల్లనే మానసిక రుగ్మతలకు లోనయ్యే వారికి దైవప్రార్థన చేయాల్సిందిగా సలహా ఇస్తున్నారు. తమ బాధల్ని మరిచిపోవడానికి, మరొకరి మీద భారం వేసి ఊపిరి పీల్చుకోడానికి మనిషికి దొరికిన మహత్తర కానుక దైవం. మతం, వర్గం, కులం, ప్రాంతం ఏదయినా మనుషులు ఏదో ఒక సమయాన తమకు నచ్చిన దైవాన్ని కొలుస్తారు. మనసులోని మాటని చెప్పుకుంటారు. దైవం మీద భారం వేసి నిశ్చింతగా వుంటారు. అందువల్లనే ఒత్తిడిని అధిగమించడానికి ఉపకరించే దివ్య ఔషధంగా తలపోస్తారు ప్రార్థనని. పండగలందు మాత్రమే కాదు, ఏ రోజయినా దైవాన్ని పూజించడం, ప్రార్థించడం ప్రశాంతతని ఇస్తుంది. దీనిని అనుసరించడంలో మనసుకు స్థిమితం ఉంటుందనుకుంటే కొనసాగించడం మంచిది. మానసికంగా బలం సంతరించుకోడానికి ఉపకరిస్తుంది ప్రార్థన. ఏ వ్యాకులత, దిగులు లేకుండా గడిపేందుకు తోడ్పడుతుంది. ఇంతకన్నా కావాల్సింది ఏముంది. అందువల్లనే ధ్యానమైనా, ప్రార్థన అయినా క్రమం తప్పక ఆచరించడం మనిషికి మేలు చేకూరుస్తుంది.

### ప్రత్యేక వ్యాసం – శివరాత్రి జాగారం..................11

ఈ నెల పన్నెండో తేదీ మహాశివరాత్రి. ఈ పర్వదినం నాడు ఉత్సవాలు జరపడానికి ద్వాదశ జ్యోతిర్లింగాలు, పంచారామాలు, అనేకానేక పట్టణాల్లో, గ్రామాల్లో వున్న శివాలయాలు సన్నద్ధమవుతున్నాయి. భక్త జనసందోహం ఆ శివక్షేత్రాలకు తరలి రావడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నది. మన రాష్ట్రంలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, ద్రాక్షారామం, భీమవరం, వేములవాడ, కాళేశ్వరం మొదలయిన ప్రాంతాల్లోని శైవక్షేత్రాలు శివరాత్రి ఉత్సవాలకు ఘనంగా ముస్తాబవుతున్నాయి.



ఇతర రాష్ట్రాలలోనూ శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఆ విశేషాలే ఈవారం చదవండి–

### కథ: నిజంగా నిజం......6



రోజు ఉదయాన్నే నిద్రలేపి అప్పటికే ఆలస్యమైయిందంటూ హడావిడి చేస్తూ పాలకార్డు, సంచీ చేతికిచ్చి బయటకు తరిమే క్రిష్ణప్రసాదు భార్య సత్యశ్రీ ఆ రోజు అతనికి విరుద్ధంగా అంటే మృదువుగా లాలనగా నిద్ర లేపుతూ కనపడింది. చేతిలో పాలకార్డు లేదు సంచీ లేదు పైగా పెదవులపై చిరునవ్వు, చేతిలో ఘుమఘుమలాడే కాఫీ కప్పు. తనకు మంచం దిగకుండానే భార్య కాఫీ తెచ్చి ఇవ్వడం అనేది ఎప్పుడో పది సంవత్సరాల క్రితం జరిగినట్లు గుర్తు.

### చిత్రభారతి: ...........46

మహానటులు గుమ్మడి వెంకటేశ్వరరావు అకస్మాత్తుగా ఈ జీవన రంగస్థలి నుండి నిష్క్రమించిన వాస్తవాన్ని తెలుగు అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. నటుడిగా ఆయనకు ఆయనే సాటి. ప్రతి తెలుగింట్లో వుండే ఓ తండ్రిని ఆయనలో చూస్తాం.



ఇంకా...గీతోపదేశం, వృత్తి పురాణాలు, తళుకు, బెళుకు, బ్లాగ్‌స్పాట్, సృష్టి, కృతి, మొగ్గ, నవీన కామసూత్ర, పదరంగం వగైరా...

### ఓ మంచిమాట: జీవితం

"అతి దగ్గరగా చూసినపుడు జీవితం విషాదంగా, దూరం నుండి చూసినపుడు సుఖాంతంగా కనిపిస్తుంది".

– చార్లీ చాప్లిన్